నేటి దినపత్రిక

# సూర్య

18వ

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,13 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

## షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్‌మెంట్‌లో దట్టమైన పొగలు

**– నలుగురిని సురక్షితంగా కిందకు దింపిన ఫైర్ అధికారులు,సిబ్బంది**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఓవైపు దట్టమైన పొగతో అపార్ట్మెంట్లో ఉన్న ప్రజలు భయాందోళన చెందారు. అయితే ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అటు అపార్ట్‌మెంట్ వాసులు,స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈఘటన ఏలూరు నగరంలోని శాంతినగర్ 7వ రోడ్‌లోని హిమనీ అపార్ట్మెంట్స్ ఫోర్ బి ఫ్లాట్లో చోటుచేసుకుంది.టివి వైర్ షార్ట్ సర్క్యూట్‌కు గురిఅయిందని సమాచారం. ఆస్తి నష్టం 10 నుంచి 15 లక్షల వరకు ఉంటుందని ప్రాథమిక అంచనాకు ఫైర్ సిబ్బంది వచ్చారు.ఏలూరు డిఎఫ్ఓ రత్నబాబు ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ సిబ్బందితో కలిసి నలుగురిని రక్షించి క్రిందకు సురక్షితంగా తీసుకువచ్చారు.ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని,ఆ ఫ్లాట్‌లో ఎవరూ లేరని స్థానికులు తెలిపారు.దీని పైన ఉన్న ఫ్లాట్‌లో నుండి నలుగురిని

- తరువాయి 2లో..

# ఆక్వా రైతుల ఆక్రందన

## - సమస్యలు గుట్టలు, పరిష్కారం ఎక్కడ ?





### నేడు భీమవరంలో సమావేశం.. క్రాప్ హాలిడే దిశగా ఆలోచన

**ఏలూరు, సూర్యబ్యూరో :** అమెరికా నిర్ణయంతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకు పోయారు. తీవ్ర నష్టాల పాలై క్రాప్ హాలిడే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం భీమవరంలో భారీ స్థాయిలో రొయ్యల రైతులు సమావేశం అవుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్వారైతులు ఇప్పటికే తీవ్రఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు ఛార్జీలు పెరుగుతున్నాయి, మేత ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి, వైరస్ విజృంభణతో దిగుబడి తగ్గిపోతోంది. మద్దతు ధర దక్కకపోవడంతో రైతులుభారీ నష్టాల్లో కూరుకుపోతు న్నారు. అమెరికా రొయ్యల దిగుమతులపై 3 నుండి 26 శాతానికి సుంకాలు పెంచడం తో ప్రాసెసింగ్ కంపెనీలు రొయ్యల ధరలు తగ్గించాయి. దీనివల్ల ఏపీలోని ఆక్వా రైతులు, ముఖ్యంగా రొయ్యల సాగు చేసే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ధరల పతనంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి.జిల్లాలో పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి,తణుకు, తాడేపల్లి గూడెం ప్రాంతాల్లో 1,30,000 ఎకరాల్లో రొయ్యల సాగు కొనసాగు తోంది. ఈ రంగంపై 26,000 మంది రైతులు, పరోక్షంగా 50,000 మంది కార్మికులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

**ఆక్వాజోన్,విద్యుత్తురాయితీపై అసంతృప్తి..**వెబ్ల్యాండ్‌లో భూమి పత్రాలు సక్రమంగా ఉన్న వారికి మాత్రమే విద్యుత్తురాయితీ వర్తిస్తుండటంతో అనేక మంది రైతులు ఈలబ్ధి నుంచి తప్పించ బడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆక్వా సాగు ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా గుర్తించి, విద్యుత్తు ధరను రూ.7నుంచి రూ.3.86కి తగ్గించారు.వైసిపి ప్రభుత్వం యూనిట్‌ను రూ.1.50కే ఇస్తామని చెప్పినప్పటికీ, ఈ-ఫిష్ విధానంలో కొత్త నిబంధనలు విధించడం రైతులకు ఇబ్బందిగా మారింది. ఉప్పు, మంచినీటి ఆక్వాజోన్లుగా విభజించి,5ఎకరాల లోపుసాగు చేస్తున్న వారికి మాత్రమే రాయితీ వర్తించేలా మార్పులు చేశారు. ఆక్వా జోన్ పరిధిలో లేని రైతులకు అదనపు లోడ్‌పేరుతో అధికఛార్జీలు విధిస్తునా న్రు. గతంలో వేల రూపాయలు విద్యుత్తు బిల్లు చెల్లించిన రైతులు ఇప్పుడు లక్షల్లో చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది.

- తరువాయి 2లో..

## రూ.14 కోట్లతో దమయపర్తి మురుగు డ్రైన్ పనులు

**– శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**రూ.14కోట్లతో మూడువేర్వేరు ప్రదేశాల్లో చేపట్టే దమయపర్తి మురుగు డ్రైన్ కాంక్రీట్ గోడనిర్మాణ పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. దొడ్డిపట్లరోడ్డుసెంట్ మేరీస్,10వ వార్డు,4వ వార్డుల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో కూటమి నాయకులతో కలిసిమంత్రి రామానాయుడు పూజ జరిపి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా ప్రాంతాల ప్రజలు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. పెద్ద సంఖ్యలో మహిళలు హారతులుఇచ్చి దీవించారు.9నెలలలోనే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న మంత్రి రామానాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు ఇచ్చారు డ్రైన్‌పై చేపట్టబోయే పనులను మంత్రి రామా నాయుడు పరిశీలించారు. పనులకు ఆటంకం లేకుండా డ్రైన్ వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## టీ.నర్సాపురం మండలంలో జోరుగా నాటు సారా

**ఇటీవల ఇద్దరు మృతి చెందారని, తక్షణమే వాటిని నిలిపివేయాలని సామాజికవేత్త పాండురంగ వినతి**



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం మండలంలో సారాఅమ్మకాలు జోరుగా సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన టి.నర్సాపురంలో, మెట్ట గూడెం, పుట్రేపు, కృష్ణాపురం, గ్రామాల్లో నాటుసారా అమ్మకాలు జోరుగా జరుగుతున్నా యి. మండలంలోని మర్రిగూడెం, బండి వారి గూడెం, వేపిగుంట, మల్లప్పగూడెం, తిరుమల దేవి పేట, బొర్రంపాలెం, వెలగపాడు, వీర భద్రవరం, బంధంచర్ల,తెడ్లం, అల్లంచర్ల పలు గ్రామాల్లో సారాతయారీతోపాటు విక్రయాలు కూడా విచ్చలవిడిగా సాగుతున్నాయని పలువురు చెప్పుకుంటున్నారు.అధికారులు అక్కడక్కడా దాడులు నిర్వహించి కేసులు పెడుతున్నా అమ్మకాలుమాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై మరింత దాడుల నిర్వహించి చట్టా లలో కఠినత్వం వ్యవహరించాలని ప్రజల కోరుకుంటున్నారు. ఈ అమోనియా సారా తాగడంవల్ల మండలంలో ఇద్దరు యువకులు మరణించడం చాలా బాధాకరమైన విషయం అని బొర్రం పాలెంకు చెందిన సామాజికవేత్త గుండె పాండురంగ

- తరువాయి 2లో..




## వేసవిలో దాహార్తి తీర్చేవి చలివేంద్రాలే..

**– అల్లూరి యువజన సంఘం చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ**

**భీమవరు,మేజర్‌న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేవి చలివేంద్రాలేనని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం టూ టౌన్ అడ్డ వంతెన దగ్గర అల్లూరి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చలివేంద్రాన్ని శనివారం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, ఎపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీఎంపీ తోటసీతారామలక్ష్మి చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. వేసవిలో ప్రధాన కూడలిలో ఇటువంటి

- తరువాయి 2లో..

# వక్ఫ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు**




**పెంటపాడు,మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందని, వక్ఫ్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును మోడీ ఆమోదింపచేశారని జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పెంటపాడు గేటు సెంటర్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. వీరికి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చీకటమిల్లి మంగరాజు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు,సీఎం. మంగరాజు,ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్లా,ఉపాధ్యక్షులు షేక్ అసేన్ మాట్లాడుతూ ముస్లిం ప్రజల అభ్యున్నతి కోసం ప్రార్థనా మందిరాల కోసం కేటాయించిన లక్షలాది ఎకరాల వక్ఫ్ భూములను కూడా కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి వక్ఫ్ ఓటు చట్ట సవరణ బిల్లును రాజ్యసభలో దుర్మార్గంగా ఆమోదింపచేసిన మోడీ ప్రభుత్వం,ముస్లిం సమాజాన్ని తీవ్రమైన మానసిక క్షోభకు గురిచేసిందని వారు మండిపడ్డారు. దేశంలో మైనార్టీల పరిస్థితి దీనాతి దీనంగా ఉందని జస్టిస్ సత్యానంద్ కమిటీ చెప్పినప్పుడు మైనార్టీలను ఉద్ధరిస్తామని అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం మైనార్టీల హక్కులను హరిస్తూ దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వంకాఅప్పారావు, దిద్దే నాగేశ్వరరావు, కొణతాల నాగరాజు,మాల మహానాడు నాయకులు ఉన్మట్ల ఏసురత్నం,ముస్లిం సంఘ నాయకులు ఇస్మాయిల్,షేక్ బాజీ,షేక్ హుస్సేన్,షేక్ మస్తాన్, షేక్ రజియా బీ,షేక్ షహీదాబీ,షేక్ ఫాతిమాబీ, షేక్ లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న కారు - ఇద్దరికి గాయాలు

**- కారు ఆగకుండా వెళ్లిపోవడంతో వెంబడించి పట్టుకున్న స్థానికులు**





**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం కైకరం జాతీయ రహదారి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. భీమవారానికి చెందిన సందీప్,రమేష్‌లు కైకరంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకులో పని చేస్తున్నారు. వీరు సామాన్ల కోసం కైకరం ఊర్లోకి వచ్చి తిరిగి వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సందీప్,రమేష్ గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ఏలూరు ఆశ్రం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు హైదరాబాద్ నుంచి తణుకు వెళు తుంది.ఆ కారు ఆగకుండా వెళ్లిపోవడంతో స్థానికులు వెంబడించి ఉంగుటూరు టోల్గేట్ దగ్గర పట్టుకున్నారు. కారు యజమాని కం డ్రైవర్ కుమార్ తణుకుకు చెందినవారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నర్సు ఆత్మహత్య

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పంతంగి ఉమా శిరీష(23) అనే యువతీ ఆత్మహత్యకు పాల్పడింది. తొలుత శుక్రవారం సాయంత్రం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పురుగుమందు సేవించి ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.

తన కుమార్తె మృతికి విస్సన్నపేటకు చెందిన ప్రవీణ్ కుమార్ అనే యువకుడు కారణమని, ప్రేమ పేరుతో మా కుమార్తెను వేధించాడని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పురుగుమందుల డబ్బాతో ఆ యువతి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. కాగా శిరీష,ప్రవీణ్ కుమార్ విజయవాడలోని ఒక ఆసుపత్రిలో పనిచేసే వారని,ప్రేమించుకు న్నారని, పెళ్లి కూడా చేసుకుందామనుకున్నారని సమాచారం. ఈ విషయం లో పెద్దల సహకారం లోపించినందువల్ల ఆ యువతీ ఆత్మహత్యకు పాల్పడిందని తెలిసింది. ఏలూరు టూ టౌన్ సిఐ అశోక్ కుమార్ యువతి తల్లిదండ్రులతో మాట్లాడి కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని చెప్పడంతో వారు ఆందోళన విరమించారు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య,డిఎస్పీ రవిచంద్ర, పారేపల్లి రామారావు, శీలం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సభకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమనికి వివిధ హొదాల్లో ఉన్న వివిధ ప్రాంతాల నాయకులు కూటమి నేతలు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం బిసి వర్గాలు ఎంపీ, ఎమ్మెల్యే లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూర్య శ్రీనివాస్, సాయిల సత్యనారాయణ, రావూరి కృష్ణ, కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర నాయకులు మాట్లాడారు. ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా శేషు ధన్యవాదాలు తెలిపారు.

## పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**- దంపతులకు భారత రత్న ఇవ్వాలి**

**- అమరావతిలో విగ్రహాలు ప్రతిష్ఠించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన ప్రభుత్వ సెలవుగా మంజూరు చేయా లని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తరపున చేయా లని,ప్రతిజిల్లాలోని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రావు మొదట మహా పురుషుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుటకు బీసీ ఎంప్లాయిస్‌కు బీసీ సంఘాల వారికి ఒక వెయ్యి చతుర్భుజాలు స్థలాన్ని కేటాయించాలని కోరారు. అమరావతిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలని, మనకి పార్వతీ పరమేశ్వరులు ఎలాగో అలాగే బీసీ జాతికి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి ఆదిదంపతులు మహా పురుషులు కావున వీరికి భారతరత్నఅవార్డుప్రభుత్వం పురస్కరించాలని కోరారు.ఈసందర్భంగా బీసీ ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాం. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బీసీ,ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ పిఆర్ విటల్‌కుమార్,శ్రీనివాస్,పామర్తి ఎస్ రాజు, లంక వెంకటేశ్వరరావు,వి విజయకుమార్, ప్రవీణ్ మీరా, ఎం.వి. సుబ్బారావు,ఎం.నాగేంద్ర, ఎం.నరేంద్ర,గోపి, గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్‌మెంట్‌లో దట్టమైన పొగలు

మొదటిపేజి తరువాయి

ఫైర్ అధికారులు తీసుకువచ్చారు. వారిలో ఇద్దరు వృద్ధులు,పని మనిషి,మరోవ్యక్తిని కిందకు తీసుకువచ్చారు. ఈ ఫైర్ రెస్క్యూలో జిల్లా డిఎఫ్ఓ రత్నబాబు,ఏలూరు ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక అపార్ట్మెంట్ వాసులు వీరిని అభినందించారు.

# ఆక్వా రైతుల ఆక్రందన

మొదటిపేజి తరువాయి

**మేము శ్రమించేది మనకా? లాభం మాత్రం వ్యాపారాలకా ?**

ఏపీ వెస్ట్ గోదావరి ప్రాన్ ఫార్మర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సెక్రటరీ సుబ్బరాజు, పలువురు ఆక్వా రైతులు మాట్లాడుతూ, “రైతుల శ్రమ, పెట్టుబడి అన్నీ మాయమవుతున్నాయి. మనకు మాత్రం ఒంటరి పోరాటమే మిగిలింది. కేంద్రం ఆక్వా ఫీడ్ ముడిసరుకు దిగుమతులపై సుంకం తగ్గించినా, ఫీడ్ కంపెనీలు, ప్రాసెసింగ్ యూనిట్లు మాత్రం ధరలు తగ్గించకుండా రైతులను దోచుకుంటున్నాయన్నారు.రైతులు ఎంత ఖర్చు పెట్టినా, రొయ్య ధర మాత్రం వ్యాపారులు నిర్ణయిస్తారు. మార్కెట్లో ధరలు తగ్గినా, ఫీడ్ ధర మాత్రం ఎప్పుడూ తగ్గదు. పొద్దున ఒక ధర, మధ్యాహ్నం ఒక ధర, సాయంత్రం మరొక ధర పెట్టి వ్యాపారులు తక్కువ రేటుకే రైతుల నుంచి రొయ్య కొనుగోలు చేస్తున్నారు. ఇది పూర్తిగా ఓ సిండికేట్ వ్యవస్థగా మారిందని తెలిపారు.రైతుల కష్టాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోతే, జిల్లాలో ఆక్వా రంగం చతికిలపడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలకొల్లుకు చెందిన జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతుల సంఘం చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఆక్వా ఫీడ్ కంపెనీల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. ఆక్వా రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కాగా రైతులు ఇబ్బందులు పడుతున్నా, మార్కెట్ ధరలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం వ్యవస్థపై పెద్ద ప్రశ్నను లేపుతోంది. రైతుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, నాక్ తరహా నియంత్రణ తీసుకురావాలి. ఫీడ్ ధరలను నియంత్రించడంతో పాటు, మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి.లేదంటే, 30 లక్షల మంది ఉపాధి పొందుతున్న ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిని, వేలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# టీ.నర్సాపురం మండలంలో జోరుగా నాటు సారా

మొదటిపేజి తరువాయి

పేర్కొన్నారు. అధికారులు కూడా తూతూ మంత్రంలాగే దాడులు నిర్వహిస్తున్నారని. రాజకీయ నాయకులు ఫోన్ చేస్తే వారు నిజమైన ముద్దాయిని వదిలేస్తున్నారని సమాచారం కూడా బలంగా వినిపిస్తుందని ఆయన అన్నారు. ఇటువంటి నాటు సారా తాగడం వల్ల ఇటీవల ఒకే గ్రామంలో,నెలలో ఇద్దరు యువకులు సారా తాగడం వల్ల మరణించారనే సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి నాటు సారాని అరికట్టాని, బెల్టు షాపులు ఎత్తివేయాలని, పలువురు కోరారు. అదేవిధంగా బొర్రం పాలానికి చెందిన సామాజిక వేత్త గుండె పాండురంగ జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

# వేసవిలో దాహార్తి తీర్చేవి చలివేంద్రాలే..

మొదటిపేజి తరువాయి

చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, అల్లూరి యువజనసంఘం సేవలు అభినందనీయమని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ అన్నారు.అన్ని ప్రధాన కూడలిలో ఇటువంటి చలివేంద్రాలు మరెన్నో ఏర్పాటు చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో పివిటి బ్రదర్స్,అల్లూరి అజయ్ వర్మ,అద్దెపల్లి సుబ్బరాజు,స్వాతి సుబ్బరాజు,దండు అరవింద్ రాజు, కోపల్లె పృథ్వీ రాజు,కోపల్లె సురేష్ రాజు,టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ,బిజెపి నాయకులు కాగిత సురేంద్ర,పేరిచర్లసుభాష్ రాజు,అడబాలశివ, వబిలిశెట్టి ప్రసాద్, అల్లూరిసాయిదుర్గ రాజు, అల్లూరి యువజన సంఘం సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సూర్య విద్యార్థుల ప్రతిభ



**నర్సాపురం, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ 2025 ఫలితాలలో పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను కోలా యశ్వంత్ బాల మణికంఠ 464,పొన్నాడ కీర్తన ప్రమీల 463, పురోహిత్ ప్రసన్న 463,వీరవల్లి యామిని శ్రీ విఘ్నేశ్వరి 462, కుచెర్లపాటి మౌనిక శ్రీ 460, పెద్దింటి తేజస్విని 459, మొగడా చైతన్య శ్రీ వీర సాయి నాగేంద్ర 458, ముచ్చర్ల ధరణి 458, పరసా విజయ్ బాబు 458, కంచర్ల నాగ హరిణి 458, ఆకన చరిష్మా 457, చినిమిల్లి మహా శ్రీ మౌనిక 457, ముత్యాల దేవి కృప 457ఎంపీసీ విభాగంలో 500 మార్కులకు గాను కురగంటి లక్ష్మి భానుజ 466 సాధించారు.

సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను చామన ఉష శ్రీ 983, రావి వినయలక్ష్మి 982, పోలిశెట్టి ఏసమ్మ 975, అడబాల రోషిణి 973,పాలా యామిని 973, గిరిగి విశాలాక్షి 971,పులపర్తి రవి సాయి కార్తీక్ 971, పోతాబత్తుల మానస తులసి 970,సీనియర్ బైపీసీ విభాగంలో కొల్లాబత్తుల యెమీమా 972,ధనికోటి జ్ఞాన దీప్తి 966 సాధించారు. ఫలితాలు విడుదల సందర్భంగా శనివారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను సెక్రటరీ&కరెస్పాండంట్ ఘంటసాలబ్రహ్మాజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్అధ్యాపకులు బి.రామచంద్ర రెడ్డి,డాక్టర్ ఏఆర్‌యస్ కుమార్,ఫాజల్, కె.జానకి రామ్, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ యు. లక్ష్మీ కాంత్,డిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి. కృష్ణ గుప్తా ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం





**ఏలూరు, మేజర్ న్యూస్ :**ఏలూరు స్థానిక లునాని నగర్‌లో విజయ మల్టీ స్పెషాలిటీ తల్లి పిల్లల ప్రత్యేక హాస్పిటల్‌ను శనివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. లూనాని నగర్‌లో విజయ హాస్పిటల్‌లో పిల్లలకు అత్యాధునిక సదుపాయాలతో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రముఖ విజయ మల్టీస్పెషల్ హాస్పిటల్లో అనుభవజ్ఞులైన డాక్టర్లు డాక్టర్ బి.ఆనంద్‌కుమార్, డాక్టర్ ఎన్. కల్పన, డాక్టర్ బి.చైతన్య, పర్యవేక్షణలో తల్లి పిల్లలకు అన్ని రకాల వైద్య సదుపాయాలతో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

## ట్రావెల్ జర్నలిజంలో ప్రతిభకు అవార్డ్

**– సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ చే ప్రభుదాస్‌కు పురస్కారం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ట్రావెల్ జర్నలిజంలో ప్రతిభకు గుర్తుగా ఏలూరు కి చెందిన ధనియాల ప్రభుదాస్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును శనివారం అందుకు న్నారు.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మ లపల్లి కళాక్షేత్రంలో జరిగిన తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్.వి, రమణ ప్రభుదాస్ ఈ ప్రత్యేక అవార్డును అందుకున్నారు. 2024లో ఈ అవార్డు ఎంపిక కొరకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారికి ఆన్లైన్‌లో పంపిన దరఖాస్తుల పరిశీలనలో పేరు ఎంపిక చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్– తెలంగాణ రెండు రాష్ట్రాల పరిధిలో ఏకైక ట్రావెల్ జర్నలిస్ట్‌గా ఎంపికై దేశ అత్యున్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తి ఎన్.వి.రమణ చే ఈ అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## చెత్తాచెదారంతో ప్రయాణికుల విశ్రాంతి భవనం

**– కూర్చోవడానికి విలు లేక ఇబ్బందులు**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ప్రయాణికుల విశ్రాంతి భవన ము గుమ్మాలకు విశ్రాంతినిస్తున్నాయి. బస్టాండ్‌ని గోడౌన్‌గా మార్చుకొని దాచుకుంటున్నారు. గుమ్మాలు, తడికలు, కర్రలు దాచుకోవడానికి అనువుగా ఏర్పాటు చేసుకున్నారు.

మండలంలోని మర్ల గూడెం గ్రామంలో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనంలో ప్రయాణికులు కూర్చోవడానికి లేకుండా చేశారు. బస్టాండ్‌లో తయారు చేసిన గుమ్మాలు కర్రలు పెట్టడంతో కూర్చోవడానికి లేక ప్రయాణికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ ఎదురుగా డ్రైనేజీ ఉండడంతో దాటలేక బస్టాండ్ ని ఉపయోగించుకోలేక పోతున్నారని ప్రజలు చెబుతున్నారు. బస్టాండ్‌లో కూర్చోవడానికి లేక బస్సుల కోసం గంటల తరబడి నిలబడవలసి వస్తుంది. సంబంధిత అధికార సిబ్బంది పట్టించుకోకపోవడంతో నెలలు తరబడి గుమ్మాలు బస్టాండ్‌లోనే విశ్రాంతి తీసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల విశ్రాంతి భవనంలో గుమ్మాలు తీయించి శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పెదలంక గ్రామంలో పౌష్టికాహార వారోత్సవాలు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలోని పెదలంక గ్రామఅంగన్వాడి సెంటర్ నందు శనివారం పౌష్టికాహార పక్షోత్సవాలు జరిగాయి ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.ఎన్. మల్లేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భ ంగా గ్రామంలోజరిగిన ర్యాలీని ఉద్దేశించి మల్లేశ్వరి మాట్లాడుతూ,, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు తీసుకోవలసిన ఆహార పదార్దాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల కోసం కూలంకషంగా వివరించారు ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తలు ఎన్.కనకదుర్గ,వి. వెంకటరమణ, ఆశాలు సీతామహాలక్ష్మి,,,జె. సుజాత ఎన్.అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్న జాతుల అభివృద్ధి కోసం పూలే అవిరళ కృషి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు**



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్బంగా పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో శుక్రవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘా నాయకులు జాతీయ బిసి సంక్షేమ సంఘము నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే నిమ్న జాతుల అభివృద్ధి కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. తన జీవిత భాగస్వామి అయిన సావిత్రి బాయి పూలేను విద్యావంతురాలుగా, భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయిని అవ్వటానికి జ్యోతి రావు పూలే సహకారం ఉందని అన్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గం యువజన అధ్యక్షులుగా మోకా శంకర్‌ను నియమిస్తూ నియామకాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ రేవు శ్రీనివాస్, పాలకొల్లు నియోజకవర్గం అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు, పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాక వరలక్ష్మి, నియోజకవర్గం యువజన అధ్యక్షులు మోకా శంకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు రాజులపూడి సుధీర్ కుమార్, కోలా కనకరాజు, కట్టుంగ నరేష్, పట్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతోనే యువకుడు మృతి

**– సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని పి.రాజవరం గ్రామంలో మద్యానికి బానిసై మృతి చెందిన కాకాని వంశీ అనే యువకుడు మృతి చెందడం చాలా బాధాకరం అని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తామన్న కూటమి ప్రభుత్వం మండలంలో గ్రామపంచాయతీకి ఐదు బెల్ట్ షాపులు ఉన్న ఎక్సైజ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఉన్నత అధికారులు ఒకసారి ఆలోచించాలి అన్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. వంశీ మృతికి పూర్తిగా ఎక్సైంజ్ అధికారుల నిర్లక్ష్యమే అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే బెల్ట్ షాపులు పెరిగిపోయి ఆ మద్యానికి బానిస అయిన యువకుడు మృతి చెందాడని ఆయన అన్నారు. మృతి చెందిన వంశీ కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఐఎన్‌టిఎస్‌ఓ సెకండ్ లెవెల్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** శ్రీ చైతన్య విద్యార్థులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ. సెకండ్ లెవెల్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 249 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారని,వీరిలో మొదటి బహుమతిగా 6వ తరగతికి చెందిన సయ్యద్ జోయా మన్నహ ట్యాబ్ గెలుచుకుందని, రెండవ బహుమతిగా స్మార్ట్ వాచ్ గెలుచుకున్నవారు సి5 కైలాష్ ,7వ తరగతికి చెందిన అడపా రేణుక ఇంకా ముగ్గురు మూడవ బహుమతి, నలుగురు నాలుగవ బహుమతి,నలుగురు 5వ బహుమతి,8 మంది ప్రత్యేక బహుమతులు, 93 మంది కన్సలేషన్ బహుమతులు, 26 మంది గోల్డ్ మెడల్స్, 108 మంది గోల్డ్ మెడల్ ,మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నారని ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. విద్యార్థుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎం.ఈ.ఓ ఎస్.కిరణ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభను వెలికితీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య సంస్థల విద్యా ప్రణాళికను, యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, ప్రశంసించారు. విద్యార్థులను, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఎ.జి.ఎం. పార్థసారథి, ఆర్.ఐ.ఉదయ భాస్కర్,కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,డీన్ మధుబాబు ప్రైమరీఇన్చార్జి ఝాన్సీవిద్యార్థులు,వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోనె సంచులు నాణ్యతలో ఎటువంటి రాజీలేదు




**– జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో భాగంగా, రైతులు ఉపయోగించే గోనె సంచులు నాణ్యతగా ఉండాలని, ఈ విషయంలో ఎటువంటి రాజీలేదని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి స్పష్టం చేశారు.శనివారం స్థానిక గౌతమి సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు,వ్యవసాయ, సివిల్ సప్లైస్,రవాణా, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2024-25 రబీ పంట కాలమునకు సంబంధించి ధాన్యం సేకరణ 02.04.2025 నుండి ప్రారంభమైందనీ, వ్యవసాయ శాఖ వారి అంచనాల ప్రకారం ధాన్యం 3.53 లక్షల మెట్రిక్ టన్నులు, లోగడ ప్రధాన కార్యాలయం ద్వారా ధాన్యం సేకరణ లక్ష్యం 1.50 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు తెలిపారు.తదుపరి రైతుల శ్రేయస్సు కొరకు జిల్లా క్షేత్ర స్థాయి అధికారుల అభ్యర్ధన మేర 2.00 లక్షల మెట్రిక్ టన్నులుగా పెంచడమైనదన్నారు. సదరు ధాన్యంను నాణ్యత నిబంధన మేరకు మేరకు ధాన్యం కొనుగోలు చేయుటకు ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందన్నారు. రబి ధాన్యం సేకరణకు సుమారు 55 లక్షల గోరు సంచులు అవసరత ఉంటుందన్నారు.గోనె సంచులు కూడా రైతులకు అందుజేయుటకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నిర్దేశించిన రైతు సేవ కేంద్రాల్లో అందు బాటులో ఉన్న గోను సంచుల వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలునకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహంలు ఉన్నా ఫిర్యాదులు చేయుటకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు08812-230448, 7702003584, 7569562076, 7569597910) నకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డీఎస్ఓ ప్రతాపరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్‌భాషా,డి శ్రీనివాస్,రైస్ మిల్లర్లు, వ్యవసాయ, సివిల్ సప్లైస్, రవాణా,సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు -కమిషనర్ అంజయ్య



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో పశువులను పెంచు యజమానులు వాటిని రోడ్లపైకి వదలడం వల్ల ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడు తుందని అటువంటి యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య తెలిపారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రోడ్ల పైకి వచ్చే పశువులను బంధించేందుకు చేసిన ఏర్పాట్ల ఆయన పరిశీలించారు.

ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులు, పిజిఆర్ఎస్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని రోడ్లపైకి వచ్చే పశువులపై చర్యలు తీసుకునే ందుక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రోడ్లపైకి వచ్చే పశువులను దూరప్రాంతాలకు తరలించటం, గో సంరక్షణ శాలలకు తరలిస్తామన్నారు. యజమానులపై కేసులు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు.

## సరిపల్లి యువకునికి అంతర్జాతీయ గుర్తింపు



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**మండలం లోని సరిపల్లి గ్రామ యువకునికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. గ్రామానికి చెందిన వెల్లిగట్ల శ్రీ వెంకట నాగ మధు ఇంటర్నేషనల్ ఇండో-నేపాల్ సిరీస్ 2025 లో క్రికెట్ అండర్-19 కేటగిరీ నుంచి ఎంపికయ్యారు. యువ ఆటగాడిగా మధు అంతర్జాతీయ స్థాయిలో అడుగుపెడుతున్న ఈ సందర్భంగా, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ అవకాశంతో మధు తన ప్రతిభను మరింతగా చాటుకుంటాడని నాయకర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నాయకులు కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

**– జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం చైర్మన్ భగవాన్ రాజు**




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఆక్వా రైతుల సంక్షేమమే జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం లక్ష్యం అని సంఘ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అన్నారు. శనివారం జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘ భవనంలో గాంధీ రాజు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో క్రాఫ్ హాలిడే ప్రకటించిన అనంతరం,ఫీడ్ కంపెనీలు కొంతమేర స్పందించాయని, ఫీడ్ ఎం.ఆర్.పి ధర పై కేజీకి నాలుగు రూపాయలు రేటు తగ్గిస్తున్నట్లు మాకు సమాచారం ఇచ్చారనీ చెప్పారు. ఇన్వాయిస్ మీద రూ.3.12 అవుతుందన్నారు. అయితే ఈ ఫీడ్ పై ప్రస్తుతం తగ్గించిన ఈ ధర, ఆక్వా రైతుకు ఏమాత్రం మేలు చేకూర్చలేదని స్పష్టం చేశారు. ఫీడ్ కంపెనీలు ధరల తగ్గింపుపై చేసిన ప్రకటన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. గత సంవత్సర కాలం నుండి పోరాటం చేసినా, ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై కూడా అధ్యయనం చేసి,రా మెటీరియల్ ధరలు తగ్గిస్తే బాగుండేదన్నారు. కేజీకి రూ.20 రూపాయలు నుండి 25 రూపాయలు తగ్గించాలని ఆక్వా రైతు సంఘాల తరపున డిమాండ్ చేస్తే,ఫీడ్ కంపెనీలు రైతులకు మేలు చేకూర్చే విధంగా కేజీకి 20 రూపాయలు తగ్గించడం మానేసి,కేవలం 4 రూపాయలు తగ్గించడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆక్వా రైతు దీన్ని అంగీకరించే పరిస్థితి లేదన్నారు. రైతులు చూస్తూ చూస్తూ ఎలా మోసపోవాలని గాంధీ రాజు సూటిగా ప్రశ్నించారు. ఫీడ్ పై,1కేజీ కి, రూ.20 తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఆక్వా రైతుల సమస్యలను వివరిస్తూ కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సంఘం తరపున సభ్యులందరూ కలిసి ఇప్పటికే మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆదివారం భీమవరంలో జరిగే జిల్లా ఆక్వా రైతు సదస్సుకు అక్కడి ముఖ్య ప్రజాప్రతి నిధులు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలో ఉన్న ప్రతి ఆక్వా రైతు తప్పకుండా హాజరుకావాలని గాంధీ రాజు పిలుపునిచ్చారు. పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాలకు సంబంధించిన రైతు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్మత్స వెంకట సత్యనారా యణ రాజు,సజ్జ వీర వెంకట సత్యనారాయణ, సుధీర్ రెడ్డి, బోనం వెంకట నరసయ్య, గుంటూరు వెంకట సత్యనారాయణ రాజు, మేడిది జాన్ రాజు,మేక ఫణీంద్ర, అంగర వర ప్రసాద్, బోనం రంగయ్య నాయుడు, దాట్ల సోమేశ్వర రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు తదితరులు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

## ఇంటర్లో గౌతమి విద్యార్థులకు అధిక మార్కులు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాలులో శ్రీ గౌతమి విద్యార్థులు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించినట్లు విద్యా సంస్థ ల చైర్మెన్ చినమిల్లీ దుర్గా ప్రసాద్ తెలిపారు .జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాలులో నర్సాపురం పట్టణంలో అందరి కంటే ఎక్కువ గా ఎంపీసీ విభాగం లో 470 మార్కులుకి గాను 466 ను తరపట్ల చైతన్య సాధించి టౌన్ ఫస్ట్ సాధించింది అని, 463 మార్కులు ఇద్దరు స్టూడెంట్స్ యన్ విషిత యన్ భావన సాధించినట్లు ఆయన తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ లొ బొడ్డు.గోపిక 1000 మార్కులు కి గాను 984 మార్కులు సాధించి కాలేజ్ ఫస్ట్ ర్యాంక్, బైపిసి విభాగం లో ఎండీ. ఫరిహ 1000 మార్కుల కి గాను 969 మార్కుల సాధించినట్లు తెలిపారు. మంచి ర్యాంక్ సాధించిన స్టూడెంట్స్ ను పాస్ అయిన అందరిని స్టాఫ్ అందరు చైర్మెన్ దుర్గా ప్రసాద్ అభిందించారు.

## ఇంటర్ ఫలితాలలో అక్కా,చెల్లెళ్లకు ప్రథమ స్థానం




**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాలలో అక్కా చెల్లెళ్లు కాలేజీ మొదటి స్థానం పొందారు. జీలుగు మిల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన అక్కాచెల్లెళ్లు గడ్డం పూజ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో 500 మార్కులకు గాను 449 మార్కుల సాధించి ప్రథమ స్థానం పొందింది. అక్క గడ్డం తలసి ద్వితీయ సంవత్సర ఫలితాలలో మొదటి ద్వితీయ రెండు సంవత్సరాలలో 1000 మార్కులకు గాను 825 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. ఓకే కళాశాలలో చదివిన ఇద్దరు అక్క చెల్లెలు మొదటి రెండవ సంవత్సరాలలో ప్రథమ స్థానం రావడంతో కళాశాల లెక్చరర్స్, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.

## జర్నలిస్టులపై కేసులు ఉపసంహరించుకోవాలి

**– ఎపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు వైస్ ప్రెసిడెంట్ అజాద్**




**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించు కోవాలని, శనివారం చింతలపూడిలో జర్నలిస్టులు గళ మెత్తారు .ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే ఆజాద్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని,అంతేకాక 24 అక్టోబర్ 11వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్,జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని,ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని ఆజాద్ గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కైకలూరులో న్యూస్ రైట్ పత్రికా ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని డిమాండ్ చేశారు.

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్యాబోధన

– జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** నైపుణ్యాభివృద్ధి కలిగిన ఉపాధ్యాయులతో, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ఉన్నత విద్య అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ అన్నారు శనివారం నవాబుపాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన పరిశీలన చేశారు. రీ జాయినింగ్ అయిన విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. గ్రామంలోని ప్రాథమికఉన్నత పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా మార్చేందుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సామర్థ్యాలు, పరీక్షలు నిర్వహణ, మధ్యాహ్నం భోజనం అమలు, శానిటేషన్, మరుగుదొడ్లు పనితీరు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భం గా డిఇఓ నారాయణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ పాఠశాలలు దీటుగా, నైపుణ్యం గల ఉపాధ్యాయులతో ఉన్నత విద్యను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ, గ్రామ నాయకులు మద్దుకూరి ధనరాజు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## రాట్నాలమ్మ తిరునాళ్లకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు





**పెదవేగి,మేజర్ న్యూస్:**పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని పెదవేగి సీఐ కె వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శని వారం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఉత్సవాల సందర్భంగా గౌరవ జిల్లా ఎస్పీ కే శివప్రసాద్ కిషోర్ ఆదేశానుసారం నూజివీడు డి.ఎస్.పి ఆధ్వర్యంలో రాట్నాలకుంట గ్రామంలోగల శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు పోలీసు వారికి సహకరించి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడంతోపాటు వాహనాలను ఆలయం వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎస్ఐ కె రామకృష్ణ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యార్థినికి పలువురు అభినందనలు



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు మండలం రాచపట్నం గ్రామానికి చెందిన కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ కుమార్తె ఉషశ్రీ కైకలూరు విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తిచేసినది.

శనివారం ఇంటర్ ఫలితాలు విడుదల చెయ్యగా మొత్తం 470 మార్కులకుగాను 445 మార్కులు సాధించినది. పలువురు శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు. ఉషశ్రీ మాట్లాడుతూ కళాశాల కరస్పాండంట్ జి.రంగారావుకి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపింది.

## తోలు బొమ్మలాట కళాకారులకు సత్కారం




**భీమవరం,మేజర్ న్యూస్ :** మర్షియస్ దేశం వెళుతున్న తోలు బొమ్మలాట కళాకారులకు శ్రీవిజ్ఞానవేదిక, పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆశీర్వచనాలు, అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తోలు బొమ్మలాట ప్రాచీన కళగా ఒకప్పుడు ప్రధాన వినోదంగా ఉండేదని, అంతరించి పోతున్న ఈ కళకు జీవం పోస్తున్న మర్షియస్ దేశా కళాభిమాని పద్మభూషణ్ డా నరసింహ ఎంతైన అభినందనీయులని అన్నారు. కేజీఆర్ఎల్ కళాశాల కోశాధి కారి గన్నాబత్తుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అరేటి ప్రకాష్, అరేటి సత్యనారాయణ మాట్లాడుతూ అనంతపురం ధర్మవరంలో వేల తోలుబొమ్మల తయారుచేస్తూ వేల ప్రదర్శనలు అందించి నేడు మర్షియస్ దేశంలో ప్రదర్శనకు ఆహ్వానం పై వెళ్ళడం మన భారత కళా రంగానికే గర్వకారణమని అన్నారు. అనంతరం తోలు బొమ్మలాట కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఏం సీతారామ్ ప్రసాద్, ఎస్ కే చాన్ భాషా, ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో ధరణి ఫస్ట్



**కుకునూర్.మేజర్న్యూస్:** మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొత్తం విద్యార్థులు 81 మంది పరీక్షలు రాయగా అందులో 27 మంది ఉత్తీర్ణులు అయ్యారని కాలేజీ మొత్తం మీద 33శాతం వచ్చిందని అలాగే సిఇ సి గ్రూప్ సెకండ్ ఇయర్ చదువుతున్న ధరణి కుమార్ అనే విద్యార్థికి 803 మార్కులు వచ్చాయని( ఇతను కాలేజీ ఫస్ట్ అని) బైపిసి సెకండ్ ఇయర్ చదువుతున్న శ్రీ రాధతరుణికి 794 మార్కులు వచ్చాయని( ఈమె కాలేజీ సెకండ్ వచ్చిందని) స్థానిక ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి


మారుముఖం నాగ సత్యప్రియ
911/1000

**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం మండలంలో ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. శనివారం ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో 55.5 శాతం, ద్వితీయ సంవత్సరం 84.2 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె నజిని తెలిపారు. బైపిసి ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 437-470 మార్కులతో మడకం కీర్తి ద్వితీయ సంవత్సరం బైపిసిలో 839-1000 మార్కులతో సిహెచ్ వెంకటదుర్గ కాలేజీ టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గూటాల హైస్కూలు ప్లస్లో ఎంపిసి గ్రూపులో 8 మంది విద్యార్థినులకు 8 మ ంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ కెవి రాఘవన్ తెలిపారు. వారిలో మారుముఖం నాగసత్యప్రియ 911-1000 మార్కులతో కాలేజీ టాపర్గా నిలిచారని, 839-1000 మార్కులతో కోలా నాగవి నూత్న రెండవ స్థానం, 818-1000 మార్కులతో సారిక లక్ష్మిశ్రీ మూడవ స్థానంలో నిలిచారని, ఎంపిసి గ్రూపులో 5 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి మాత్రమే ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన మాంటిసోరి విద్యార్థులు





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక లజపతిరాయ్ పేటలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఎస్పిఎస్ ప్రకాష్ తెలియజేశారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 470 మార్కులు గాను లెక్కింశెట్టి గీతా హారిక 464 మార్కులు,ముదునూరి మనోహరి 462 మార్కులు, ఉద్దరాజు ప్రశాంతరాజు 461 మార్కులు, నక్కవరపు గాయత్రి 460మార్కులు,తామడ మహాలక్ష్మి 460 మార్కులు సాధించారని అదేవిధంగా బైపీసీ విభాగంలో 440గాను, వేమన ధనలక్ష్మి 433మార్కులు, వంకా ప్రవల్లిక 428 మార్కులు,నెలపూడి గీతిక 427 మార్కులు సాధించారని ఆయన తెలియజేశారు.

కళాశాల యాజమాన్యం ప్రత్యక్ష పర్యవేక్షణలో, అధ్యాపకులు అంకితభావంతో ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయడం ద్వారానే ఈ విజయాలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సాధించగలుగుతున్నామని అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణవర్మ అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్ప గుచ్చాలు అందించి ఆయన అభినందించారు,

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో ఉన్న అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో 90 వ సీతా రాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు పోలీస్ సిబ్బంది ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు పాల్గొని మహా అన్న సమారాధన ప్రారంబించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు,పోలీసు సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ అన్ని దానలలో అన్నదానం చాలా ఉత్తమమైనదిగా భావించబడుతుంది. మన పూర్వీకులు ఈ తరహా కార్యక్రమాలలో ప్రజలు అందరూ కలిసి కుల మతలు తేడ లేకుండా భోజనం చేయడం ద్వారా పరస్పర సౌహార్దాన్ని పెంపొందించుకోవాలని ఏర్పాటు చేశారు. ఇటువంటి ఆచారాలు మన సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు తెలియ చేసేందుకు అద్భుతమైన మార్గాలు అని పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో జిల్లా ప్రజలు, పోలీస్ సిబ్బంది సుఖ సంతోషాలతో, శాంతియుత జీవనాన్ని సాగించాలని, ప్రజలకు పోలీస్ సిబ్బందికి మంచి జరగాలని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్ డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆర్.ఐ పవన్ కుమార్, ఆర్.ఎస్.ఐలు,ఏఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూతపడిన ఎస్సీ బాలికల హాస్టల్‌ని పునరుద్ధించాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మూతపడిన ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పునరుద్ధించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని కోరారు. బుట్టాయిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్,కాంగ్రెస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వివిధ కారణాల రీత్యా గత 15 సంవత్సరాల క్రితం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మూసి వేయడం జరిగిందన్నారు. బుట్టాయిగూడెం, రెడ్డి గణపవరం,దొర మామిడి,ముప్పునవారి గూడెం,అచ్చయ్య పాలెం, కొమ్ముగూడెం,కోట రామ చంద్రపురం గ్రామాల నుండి కాకుండా వివిధ మండలాల నుండి ఎంతోమందిపేద దళిత విద్యార్థులు చదువుకునే వారని ఆయన తెలియజేశారు. పక్క మండలాల్లో ఎస్సీ బాలికల వసతి గృహం లేకపోవడంతో బుట్టాయిగూడెం వచ్చి చదువుకునే వారిని అన్నారు. పేద దళిత విద్యార్థులు దూర ప్రాంతం వెళ్లి చదువుకోలేక చదువు మానేసి కూలి పనులకు వెళ్లే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ బాలికల వసతి గృహం లేకపోవడంతో జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి గతంలో వినతి పత్రం ఇచ్చామని ఎస్సీ బాలికల హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కుటుంబరావు,మైనార్టీ సెల్ నాయకులు అమర్తల యేసు పాదం,దళిత సంఘం నాయకులు తలారి రాజు,యువజన సంఘం నాయకులు బేతంపూడి శ్యామ్,నున్న రాజు తదితరులు ఉన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని వ్యూహిత జాయిసి



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** ఇంటర్ పరీక్షల్లో గొరగనమూడి విద్యార్థిని మంచి మార్కులతో పాస్ అవడంపట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ పరీక్షల్లో గొరగనమూడి గ్రామానికి చెందిన మాండ్రు దాసుబాబు జయాలక్ష్మి కూమార్తే వ్యూహిత జాయిసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. భీమవరం ఆదిత్య జూనియర్ కళాశాలలో చదువుతున్న జాయిసి 1000 మార్కులకుగాను 924 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణు రాలైంది. వ్యూహిత ను గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు,గ్రామ పెద్దలు,తోట విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ప్రభుత్వ విప్ నాయకర్




**నర్సాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం మండలంలోని చిట్టవరం గ్రామానికి చెందిన ఈదా ప్రభుదాసు కి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 4.5 లక్షల ఎల్ ఓ సి లెటర్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సామాజిక బాధ్యత నెరవేర్చే దిశగా ప్రజలకు తక్షణ సాయం అందించేందుకు శ్రీ బొమ్మిడి నాయకర్ గారు ఎల్లప్పుడూ ముందుండతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సహాయ నిధుల ద్వారా అవసరమైనవారికి సకాలంలో సహాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# నిమ్న జాతుల అభివృద్ధి కోసం పూలే అవిరల కృషి

**జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు**

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో శుక్రవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘా నాయకులు జాతీయ బిసి సంక్షేమ సంఘము నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే నిమ్న జాతుల అభివృద్ధి కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. తన జీవిత భాగస్వామి అయిన సావిత్రి బాయి పూలే ను విద్యావంతురాలుగా, భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయిని అవ్వటానికి జ్యోతి రావు పూలే సహకారం ఉందని అన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గం యువజన అధ్యక్షులుగా మోకా శంకర్ ను నియమిస్తూ నియామకాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ రేవు శ్రీనివాస్, పాలకొల్లు నియోజకవర్గం అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు, పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాక వరలక్ష్మి, నియోజకవర్గం యువజన అధ్యక్షులు మోకా శంకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు రాజులపూడి సుధీర్ కుమార్, కోలా కనకరాజు, కట్టుంగ నరేష్, పట్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆద్వర్యంలో లాకులు సెంటర్లో నందు బాటసారులకు, ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు జోగాడ ఉమామహేశ్వర ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మామిడిశెట్టి చిట్టిబాబు,దేవ రాజేష్ ,కొర్రగింజల హనుమంతురావు ,సాకాకమలాకర్,వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సభ్యులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## ఇంటర్లో గౌతమి విద్యార్థులకు అధిక మార్కులు

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** ఇంటర్ ఫలితాలులో శ్రీ గౌతమి విద్యార్థులు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించినట్లు విద్యా సంస్థల చైర్మెన్ చినమిల్లి దుర్గా ప్రసాద్ తెలిపారు .జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాలులో నర్సాపురం పట్టణంలో అందరి కంటే ఎక్కువగా ఎంపీసీ విభాగంలో 470 మార్కులుకి గాను 466ను తరపట్ల చైతన్య సాధించి టౌన్ ఫస్ట్ సాధించింది అని, 463 మార్కులు ఇద్దరు స్టూడెంట్స్ యన్ విషిత యన్ భావన సాధించినట్లు ఆయన తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బొడ్డు.గోపిక 1000 మార్కులుకి గాను 984 మార్కులు సాధించి కాలేజ్ ఫస్ట్ ర్యాంక్, బైపిసి విభాగంలో ఎండీ. ఫరిహ 1000 మార్కులకి గాను 969 మార్కుల సాధించినట్లు తెలిపారు. మంచి ర్యాంక్ సాధించిన స్టూడెంట్స్‌ను పాస్ అయినఅందరిని స్టాఫ్ అందరు చైర్మెన్ దుర్గా ప్రసాద్ అభిందించారు.

## బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**ఇరగవరం మేజర్‌న్యూస్ :** బి.సి.లకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 52శాతం రిజర్వేషన్ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జోన్-2 ఇంచార్జ్ ఏలూరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి.సి.జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 52శాతం ఉన్న.బి. సి లకు విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 52శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని విమర్శించారు. దీనిపై రాష్ట్రంలో అన్ని జిల్లా కలక్టరేట్ల వద్ద బి. సి గర్జన,ధర్నాలు నిర్వహించినట్లు చెప్పారు.బి. సి ల జనాభా ప్రకారం మేమెంత మాకంత అనే నినాదంతో కలిసికట్టుగా పోరాటం చేస్తామని చెప్పారు.

వై. సి. పి ప్రభుత్వం 2024 జనవరి, ఫిబ్రవరి నెలల్లో సచివాలయం ఉద్యోగుల ద్వారా బి.సి.జనాభా లక్కలు సేకరించారని దానిప్రకారం రాష్ట్రంలో బి.సి వర్తింపచెయ్యాలని ఆయన కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బి. సి వర్గం బలోపతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో బి.యస్పి.పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొల్లాబత్తుల ఏలీయారాజు, బి. యస్పి రాష్ట్ర కార్యదర్శి రత్నరాజు, వైస్ ప్రెసిడెంట్ షర్మిల జయబాబు, తణుకు అధ్యక్షులు ధనంజయ, తణుకు నియోజక కన్వీనర్ అడబాల దుర్గాప్రశాంతి, బుగ్గే రేచర్ల, కాటూరి గంగాధర్ (పొదలాడ), శేఖర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యం కోసమే గావ్ ఛలో అభియాన్



**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల చైతన్యం కల్పించడం కోసమే బిజెపి ఆధ్వర్యంలో గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి రవి అన్నారు. భీమవరం మండలం చినఅమీరం గ్రామంలో శనివారం బిజెపి నాయకుల బృందం అంగన్వాడి స్కూల్‌లో సౌకర్యాలను పరిశీలించి పిల్లల కుటుంబ సభ్యులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి పిల్లలకు చాక్లెట్స్,బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పేషెంట్లకు అందించే చికిత్స వివరాలను, సౌకర్యాలను సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని బిజెపి బృందం సూచించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి స్థానిక ప్రజల ఇళ్లకు వెళ్లి బిజెపి నాయకులు వివరించారు. ప్రతి బిజెపి కార్యకర్త కేంద్రం అమలు చేస్తున్న పథకాల గురించి తెలుసుకోవాలని అర్హులకు కేంద్ర పథకాలు అదేవిధంగా కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిదుర్గరాజు కోమటి రవికుమార్ బిజెపి పడమర టౌన్ అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద రావు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ కో కన్వీనర్ చెరుకూరి వెంకట కృష్ణంరాజు, భీమవరం టౌన్ తూర్పు మండల అధ్యక్షులు అడబాల శివ,బెనర్జీ, గొట్టుముక్కల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం

**– రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష నేతల ఆందోళన**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వక్ఫ్ బోర్డ్ 2025 చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధమని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ముక్త కంఠంతో బిల్లును వ్యతిరేకించారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో వక్ఫ్ బోర్డ్ 2025 చట్ట సవరణను వ్యతిరేకిస్తూ జిల్లా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి విశ్రాంతి జడ్జి అడబాల లక్ష్మి అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన రావు,వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసరావు,ముస్లిం జేఏసీ కన్వీనర్ మహమ్మద్ ఇలియాస్,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, ప్రముఖ న్యాయవాది పిపి శాస్త్రి,బికేయంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బి ప్రభాకర రావు, సిపిఐ నాయకులు పి కిషోర్ తదితరులు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి నాయకత్వాన 2014లో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ముస్లిం మైనార్టీల పైన, క్రిస్టియన్ మైనార్టీల పైన, లౌకిక వాదుల పైన, వామపక్షాలపై దాడులకు పూను కుంటుందని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగానే ముస్లింల హక్కులకు భంగం కల్పిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా 2025 వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించి కేంద్ర ప్రభుత్వం అమలుకు సిద్ధమైందని అన్నారు. సిపిఐ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముస్లిం జేఏసీ నాయకులు సయ్యద్ బాజీ,సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు కురెళ్ళ వరప్రసాద్, కడుపు కన్నయ్య,ఎం ఏ హాకీమ్, మావూరి విజయ,భజంత్రీ శ్రీనివాసరావు, బుగత జగన్నాథరావు,యర్రా వెంకటేశ్వర్లు,జి స్వాతి,కె.సుధారాణి, బుగ్గల ప్రభాకర్,ఏ యోహన్,యు లక్ష్మి, భవాని,భాగ్యలక్ష్మి, ఉషా,కే జగన్,ఏ త్రిమూర్తి, మద్దాల ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనుల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదు

**– ఫీల్డ్ అసిస్టెంట్‌ను హెచ్చరించిన ఎంపిడిఓ శ్రీనివాస్**



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఉపాధిహామి పనుల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ ను హెచ్చరించారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. పనుల్లో నాణ్యత,పరిమాణల్లో ఏ విధమైన అవకతవకలు పాల్పడవద్దని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలీలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాథమిక చికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని వాడగాల్పులు విచే అవకాశం ఉన్నందున కూలీలకు నీడ ఏర్పాటు ఉండేలా చూడాలని చెప్పారు.మస్టర్లు, కూలీల హాజరులో ఎటువంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు బకాయిలు ఉన్న కూలీలకు త్వరలో కూలీ సొమ్ము విడుదల వుతాయని చెప్పారు. ఉపాధి పనులు జరుగుతున్న గ్రామాల్లో ఎప్పటికప్పుడు పి.డి.,ఏ.పి.డి, తదితర అధికారులు తనిఖీలు నిర్వహించనున్నందున సంబంధిత అన్ని రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. కూలీలు అధికంగా హాజరయ్యే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## మారుజాతి కలప వాహనం సీజ్

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రత్తిపాడు నుండి కొయ్యలగూడెం వస్తున్న డిసిఎం వాహనాన్ని శనివారం తెల్లవారుజామున సుమారు 2గంటలకు నైట్ డ్యూటీలో భాగంగా కన్నాపురం సెక్షన్ అధికారి బి.దినేష్, పి ఆర్ గూడెం బీట్ అధికారి ఆర్.నవతేజ తనిఖీ చేయగా అందులో మారుజాతి కలప కనిపించింది. వాహనాన్ని సీజ్ చేసి కన్నాపురం అటవీశాఖ రేంజ్ కార్యాలయంకు తరలించారు. వాటి విలువ సుమారు రూ.25వేలు వరకు ఉంటుంది అని అధికారులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ సాయి ప్రతిభ విద్యార్థుల విజయ భేరి



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** ధర్మాజీగూడెంలో శ్రీ సాయి జూనియర్ కళాశాల, శ్రీ ప్రతిభ కళాశాల లో శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించారు. దీనిలో భాగంగా ద్వితీయ సంవత్సరంలో అన్నవరపు సునీత 1000 మార్కులకు గాను 978 మార్కులు ప్రథమ సంవత్సరంలో వేల్పుల జాహ్నవి 470 మార్కులకు గాను 457 మార్కులు ,ఇంటర్ ప్రథమ సంవత్సరం 74 శాతం ఉత్తీర్ణత సాధించగా,ద్వితీయ సంవత్సరం 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విధ్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కోసూరి నరసింహారావు, డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి, ప్రిన్సిపాల్ డల్లి రత్నారావు,అధ్యాపకులు అభినందించారు.

# కిన్నెర ఉగాది పురస్కారం అందుకున్న నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ రమణారావు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు కిన్నెర –శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాన్ని ఇటీవల అందుకున్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు న్యాయ, పోలీస్, రక్షణ, ఇంజినీరింగ్, సాహిత్యం, వైద్యం, నాటకం, నృత్యం, సంగీతం, ప్రసార మాధ్యమం, చిత్రలేఖనం, హస్త కళలు వంటి పలు రంగాల్లో విశేష సేవలందించిన వారిని ఏటా గుర్తించి వారిని అవార్డులతో సత్కరించటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలోభాగంగా ఈ ఏడాదికిగాను సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ఆచార్యులు రమణారావును ఎంపిక చేశారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో కనుల పండుగగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చే రమణారావు కిన్నెర– శ్రీ విశ్వావసు నామ ఉగాది (రావు సాహెబ్ భావరాజు సత్యన్నారాయణ స్మారక) పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు గ్రహీత రమణారావుకు ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, పలువురు విభాగాధిపతులు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.ప్రభుత్వ కొలువు ఆచార్యులు, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో బి.ఈ,ఐఐటి ఢిల్లీ నుంచి ఎంటెక్, పి.హెచ్.డి, పోస్ట్ డాక్టరేట్ ను యూ.కే లోని యూనివర్సిటీ ఆఫ్ వేల్స్ (స్వాన్సి) నుంచి సివిల్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో (డిగ్రీలు) పట్టాలను అందుకున్నారు. 1985 లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యునిగా భాధ్యతలు చేపట్టి వివిధ హోదాల్లో పనిచేసి, ఆయా పదవులకే వన్నె తెచ్చారు. ప్రస్తుతం చత్తీస్ గఢ్ లోని రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్ గా, ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్వికెపి విజయకేతనం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఇంటర్ పరీక్షల ఫలితాలలో ఎస్వికేపి, పితాని వెంకన్న జూనియర్ ఎయిడెడ్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ అన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో కొండవీటి ఆదిత్య యశస్వి (ఏటి గ్రూపు ) 987, పెదపూడి సుప్రియ (బైపిసి) 984, నక్క రాజబాబు (బైపీసీ) 976 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మరియు ప్రథమ సంవత్సరం ఫలితాలలో చిట్టాల బాలసత్య దుర్గారావు (బైపిసి) 428 మార్కులతో 97.3 శాతం,మరపట్ల బొమ్మన (ఏటి) 479 మార్కులతో 95.8 శాతం,బంగారు రామ గణేష్ (ఏటి) 473 మార్కులతో 94.6 శాతంతో వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ,కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు,కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, పాలకవర్గ సభ్యులు ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కవి డా.బాలచందర్‌కు అంబేద్కర్ పురస్కారం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని అంబేద్కర్ జీవిత చరిత్ర నుంచి కవితను అందించిన బాలచందర్ ను అభినందిస్తూ అంబేద్కర్ పురస్కారం, ప్రశంసాపత్రం అందించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కలిదిండి రామచంద్రరాజు, ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## జడ్పీ చైర్ పర్సన్ కుటుంబాన్ని పరామర్శించిన సభ్యులు బాలరాజు



**పెదపాడు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అత్త ఘంటా ప్రసాద్ రావు అమ్మ అచ్చుమాంబ అకాల మరణం కారణంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అచ్చుమాంబ చిత్ర పటానికి పూల మాల ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుగ్గిన శ్రీను,కుమార్, జీలుగుమిల్లి మండల నాయకులు కూరం వెంకటేశ్వరరావు,డేవిడ్ రాజు,ఎన్‌డిఎ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమ్మకాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక 50 డివిజన్ మార్కెట్ యార్డ్ నందు నిమ్మకాయల వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాశాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతిరావు, వర్తక సంఘం వారు పాల్గొన్నారు.